దినపత్రిక
# సూర్య
గురువారం 07 మార్చి 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# నెల్లూరు జిల్లా క్లీన్ స్వీప్ చేస్తాం

-సీఎం జగన్ సంక్షేమ పాలనే మా ధైర్యం

-పుట్టిన గడ్డకు రుణం తీర్చుకుంటా

-ప్రజల నుంచి విశేష స్పందన

-నెల్లూరు జిల్లాకు ఎయిర్ కనెక్టివిటీ నా ప్రధాన లక్ష్యం

-సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ ముందంజలో రాష్ట్రం

-ప్రశాంత్ కిషోర్ ది స్వార్థంతో కూడిన తప్పుడు అభిప్రాయం

-నెల్లూరు క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎంపీ విజయసాయి రెడ్డి









**నెల్లూరు,మేజర్న్యూస్::** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పార్లమెంటు స్థానంతో పాటు 7 అసెంబ్లీ నియోజక వర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల పదినెలల కాలంలో ప్రజలకు అందించిన సుపరిపాలనే కారణమని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ నియోజక వర్గ సమన్వయ కర్త శ్రీ వి. విజయసాయి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు పట్టణంలో రామ్మూర్తి నగర్ లో బుధవారం క్యాంపు కార్యాలయం ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను నెల్లూరులో పుట్టానని, ఇక్కడే పెరిగానని, విద్యాభ్యాసం చేసానని తాను పుట్టిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరుకు రోడ్డు, రైలు కనెక్టివిటీ ఉన్నప్పటికీ ఎయిర్ కనెక్టివిటీ లేదని, ఇక్కడ

మిగతా 2లో

## బీసీ డిక్లరేషన్ స్వాగతిస్తున్నాం

బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఓట్టూరు సంపత్ రాజు యాదవ్

నెల్లూరు నగరంలో బీసీ సంఘాల ర్యాలీ



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )**మంగళగిరిలో రెండు రోజుల క్రితం జరిగిన జయహో బిసి సభలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రకటించిన బీసీ డిక్లరేషన్ను బీసీ సంఘాలన్నీ స్వాగతిస్తున్నామని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఓట్టూరు సంపత్ రాజు పేర్కొన్నారు. నెల్లూరు నగరం మినీ బైపాస్ రోడ్డు లోని జ్యోతిరావు పూలే దంపతులకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అక్కడి నుంచి బైక్ ర్యాలీ నగరంలోని నర్తకి సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో జిల్లాలోని దాదాపు 17 బిసి కుల సంఘాల

మిగతా 2లో

ఎన్నికల ప్రక్రియలో 16 నోడల్ బృందాల

## పాత్ర కీలకం

- ప్రత్యేక కార్యాచరణతో విధులు నిర్వహించాలి
- ప్రతి అంశాన్ని రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలి
- ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాల్సిందే
- నిర్లక్ష్యంగా ఉంటూ తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో ఎంపిక చేసిన 16 నోడల్ బృందాలు ప్రత్యేక కార్యాచరణతో సమర్ధవంతంగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

మిగతా 2లో

## రెవిన్యూ, రీసర్వే సమస్యలను పరిష్కరించేందుకు కృషి

-జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**జిల్లాలో రెవిన్యూ, రీసర్వే సమస్యలుపరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ వెల్లడించారు . బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో నూతన జాయింట్ కలెక్టర్ పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ మరియు భూ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా మన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ 2020 ఐఏఎస్ బ్యాచ్ కి చెందినవారు. సేతు మాధవన్ తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరికి చెందినవారు. ఆయన గతంలో ప్రకాశం జిల్లాలో ట్రైనింగ్ కలెక్టర్ గా మరియు మార్కాపురం సబ్ కలెక్టర్ గా పనిచేశారు. రాష్ట్ర ఎం ఎస్.ఎం.ఇ శాఖలో సీఈఓ గా పనిచేస్తూ బదిలీపై నెల్లూరు జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా నియమించడం జరిగిందన్నారు.

# నెల్లూరు జిల్లా క్లీన్ స్వీప్ చేస్తాం

పరిశ్రమలు, ఆక్వా రంగం, వ్యవసాయ రంగ ఉత్పత్తులు ఎయిర్ కనెక్టివిటీ సదుపాయం కల్పించడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. తాను పార్లమెంటులో టూరిజం, ట్రాన్స్ పోర్టు, కల్చర్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గా ఉన్నందున దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణానికి మరింతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నెల్లూరు జిల్లా వాసిగా ఇక్కడి పరిస్థితులపై తనకు పూర్తి అవగాహన ఉందని, త్వరలోనే తన ప్రణాళిక వెల్లడిస్తానని అన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసంతో ఉన్నారని, ఈ మేరకు కందుకూరు నుంచి నెల్లూరు వరకు దారి పొడవునా ప్రజలు చూపించిన అభిమానమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సంక్షేమంలో దూసుకుపోతున్న జగన్ ప్రభుత్వం అభివృద్ధిలో వెనుకబడిందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గత చంద్రబాబు పరిపాలనతో పోల్చుకుంటే 2019-24 మధ్య జగన్మోహన్ రెడ్డి అందించిన సుపరిపాలనతో ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని అలాగే రాష్ట్ర స్థూల ఉత్పత్తి కూడా పెరిగిందని సూచికలు చెబుతున్నాయని అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి జీవన ప్రమాణాలు పెంచారని అన్నారు.

**సిద్ధం సభలకు ప్రజల నుంచి విశేష స్పందన**

జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో 2024 ఎన్నికలకు తామంతా సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, మేనిఫెస్టో అన్ని అంశాల్లోనూ సిద్ధంగా ఉన్నామని, ముఖ్యమంత్రి ఫేస్ తో తాము ఎన్నికలకు సిద్ధమని విజయసాయి రెడ్డి అన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ చేస్తుంటే రానున్న ఎన్నికల్లో 175 కి 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25కి 25 పార్లమెంట్ స్థానాలు గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

**ఐదేళ్ల అనుభవంతో రెట్టింపు సంక్షేమ పాలన**

2019నుంచి 2024వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సుపరిపాలన, అన్ని వర్గాల ప్రజలకు అందించిన సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఐదేళ్ల అనుభవంతో రానున్న ఐదేళ్లలో రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు అందిస్తారని అందుకు ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.

**వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ప్రశాంత్ కిషోర్ అభిప్రాయం**

ప్రశాంత్ కిషోర్ వెల్లడించిన అభిప్రాయానికి ఏమాత్రం లాజిక్ లేదని, స్వార్థ ప్రయోజనాలతో వ్యక్తపరిచిన స్వంత అభిప్రాయం మాత్రమేనని, ఆయన అభిప్రాయాలకు లాజికల్ ఆధారాలేవీ లేవని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎవ్వరూ అతని మాటలు విశ్వసించే పరిస్థితిలో లేరని అందుకు సీఎం జగన్ పై చూపిస్తున్న అభిమానమే సాక్ష్యమని అన్నారు. ఈ మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నెల్లూరు మేయర్ స్రవంతి, పార్టీ ఎస్సీ విభాగ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.పో

**నెల్లూరులో విజయసాయి రెడ్డికి ఘనస్వాగతం**

**అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు**

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రకటించిన అనంతరం బుధవారం నెల్లూరుకు చేరుకున్న ఎంపీ విజయసాయి రెడ్డికి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కందుకూరు నియోజకవర్గం సరిహద్దు ప్రాంతం ఉలవపాడు జాతీయ రహదారి వద్ద కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్త బుర్రా మధుసూదన్ యాదవ్, ఇతర నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి ఆహ్వానం పలికారు. అక్కడి నుంచి వాహనాలతో ర్యాలీగా తరలివచ్చారు. అలాగే కావలి నియోజకవర్గం రుద్రకోట వద్ద ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయసాయి రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామం వద్ద ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం కోవూరు నియోజకవర్గం రాజుపాలెం ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో స్వాగతం పలికిన అనంతరం నెల్లూరు నగర పరిధిలోని అయ్యప్ప దేవాలయం వద్ద పూజ నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీతో విజయసాయి రెడ్డి ఇతర నాయకులతో కలిసి పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.

# ఎన్నికల ప్రక్రియలో 16 నోడల్ బృందాల పాత్ర కీలకం

హరి నారాయణన్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియకు చేపడుతున్న చర్యలను నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కార్యక్షేత్రంలో ఆర్ఓలు, నోడల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం కావాలని,సక్రమ ఎన్నికల నిర్వహణ కు వృత్తి నైపుణ్యంతో కూడిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 16 విభాగాల సమష్టి భాగస్వామ్య కృషితో ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. ఆర్ ఓ లు ప్రధాన బాధ్యత తీసుకుని ముందుండి ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఎన్నికల విధులలో పాల్గొనే సెక్టోరల్ అధికారులు, సూపరవైజర్ లకు , పీఓ లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి ఇఆర్వో, సెక్టార్ ఆఫీసర్ తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి అవసరమైన మౌలికవసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. ఎన్నికల ప్రకటన జారీ అయినప్పటి నుండి ప్రతిక్షణం ఎంతో విలువైనదని, ఏ సమయానికి ఏమి చేయాలో ప్రణాళిక రచించుకుని తదనుగుణంగా పని చేయాల్సి ఉంటుందన్నారు. చట్టబద్ధంగా సంక్రమించిన విధులను ఆర్వోలు అందరూ బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం అనేక ఐటీ అప్లికేషన్లను తయారు చేసిందని, ప్రతి యాప్ ను క్షుణ్ణంగా పరిశీలించి, పరీక్షించి సిద్ధంగా ఉండాలన్నారు. ఆర్వోలు నిబద్ధత తో కూడిన టీమ్ లను తయారుచేసుకునే విధానం తోనే ఫలితాలు ఆధారపడి ఉంటాయన్నారు. రోజువారీ నివేదికలను నిర్ణీత సమయంలోనే సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క నోడల్ అధికారి చెక్ లిస్టును తయారు చేసుకుని, ఆ ప్రకారం విధులను పొరపాట్లు లేకుండా నిర్వహించాలన్నారు. తేదీలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రతిరోజు పరిశీలన చేసుకుని, ముందుగానే సంసిద్ధం కావాలని సూచించారు. ప్రధానంగా ఈవీఎంల మేనేజ్మెంట్, ఎన్నికల కోడ్ అమలు, ఎక్స్పెండిచర్ బుక్ చేయడం, ఎం సి ఎం సి కమిటీ అమలు, ఓటర్లను చైతన్య పరచడం, సి విజిల్, హెల్ప్ లైన్ 1950, నేషనల్ గ్రీవెన్స్ రెడ్ డ్రస్ అండ్ సిస్టం ఆన్లైన్ పోర్టల్లకు వచ్చే ఫిర్యాదులపై దృష్టి పెట్టడం, పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ మొదలైన ప్రధాన అంశాలకు సంబంధించిన నోడల్ బృందాలు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల విధులను నిర్వహించి, ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సూచించారు. ప్రజాస్వామ్యం విలువను మరింత పెంచేలా పూర్తి పారదర్శకంగా, నిజాయితీగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. ఎవరికి భయపడ వద్దని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను మేరకే అధికారులు అందరూ నడుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, రిటర్నింగ్ అధికారులు మలోల, మధులత, శీనా నాయక్, వివిధ శాఖల నోడల్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసాయిదర్బార్ లో శ్రీ పాండురంగ స్వామి ఆనంద అగ్నిగుండ మహోత్సవము.

నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:బాలాజీ నగర్ చివర పద్మావతి నగర్ లో వెలసియున్న శ్రీ సాయిదర్బార్ అద్దాల మందిరమునకు సమీపంలో ఉన్న ప్రాంగణంలో శ్రీ సాయినాథ స్వామి , శ్రీ పాండురంగ స్వామి వార్ల పరిపూర్ణ అనుగ్రహముతో అగ్నిగుండ మహోత్సవము అత్యంత వైభవంగా జరిగింది.మార్చి 5వ తేదీ రాత్రి నుండి మార్చి ఆరవ తేదీ ఉదయం వరకు గురువు లక్ష్మీ సాయి ఆధ్వర్యంలో పందరి భజనలు జరిగాయి.అలాగే ఈ కార్యక్రమానికి కొల్లపూడి శీను గురువు తులసిరాం గురువు సహకారాన్ని అందించారు అలాగే నెల్లూరు జిల్లా నలుమూలల నుంచి సుమారు 30 మంది పందరి భజన గురువులు వారి శిష్య బృందాలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే 300 మంది భక్తులు పందరి భజన నృత్యాలు చేశారు .వెయ్యి మంది పైన భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు.ముఖ్యంగా అష్ట లక్ష్ముల అవతారాలు,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అవతారము,శ్రీకృష్ణ లీలలు, ఘోరా కుంభార్ ఘట్టము,ఉగ్రహార నరసింహ స్వామి దండకము అందరిని ఆకట్టుకున్నాయి.అలాగే పందరి భజన వేసిన భక్తులందరూ పాండురంగ స్వామి లో లీనమై తమ శరీరాలను మరచిపోయి నృత్యాలు చేశారు, అలాగే వేకువజామున నాలుగు గంటల నుండి భక్తులందరూ ఓం హర నారసింహ,రంగా రంగా పాండు రంగా అంటూ నామం పలుకుతూ సుమారు 400 మంది భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు.అలాగే వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రసాద వినియోగము జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమాన్ని సాయి దర్బార్ మందిరాల చైర్మన్ మధు సాయి అలాగే సాయి దర్బార్ గౌరవ సలహాదారులు పాబోలు రామసుబ్బయ్య పర్యవేక్షించారు.

## శ్రీ కాకర్ల సురేష్ ని కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు



వింజమూరు మేజర్ న్యూస్ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కాకర్ల సురేష్ ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొబ్బురి వెంగళరావు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి కొండలరావు వింజమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అన్న నందమూరి తారక రామారావు ప్రతిమను బహూకరించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో కాకర్ల సురేష్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు

## బీసీ డిక్లరేషన్ స్వాగతిస్తున్నాం

నాయకులు పాల్గొన్నారు . బుధవారం నిర్వహించిన ఈ బైక్ ర్యాలీ సంపత్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు గతంలో అన్ని విధాల పెద్దపీట వేసింది దివంగత నందమూరి తారక రామారావు అని ఆయన పేర్కొన్నారు. అందువల్లే బీసీల రాజకీయ హక్కుల సాధన కోసం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎన్టీ రామారావు విగ్రహం చేతిలో ఉంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. బీసీల కోసం చట్ట భద్రత కల్పిస్తామని, బీసీలకు సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ తమ డిక్లరేషన్ లో పేర్కొన్న అన్ని అంశాలను బీసీ సంఘాలన్నీ స్వాగతిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు ప్రాధాన్యత కల్పించారని, చట్టసభల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతే పెరిగిందని అందుకే బీసీల్లోని అధిక భాగం తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని ఈ నేపథ్యంలో ఈసారి బీసీల్లో రాజకీయ చైతన్యం పెరిగిందని చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు ఇవ్వాలని బీసీలు కోరుకున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బీసీల కోసం రెండు స్థానాలు ప్రకటించడం జరిగిందని కానీ తెలుగుదేశం పార్టీ కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ప్రకటించకపోవడం తమలో ఆందోళన రేకెత్తిస్తుందని ఆయన అన్నారు. బీసీలకు సరైన న్యాయం జరిగేటట్లు కృషి చేస్తామని టిడిపి జిల్లా నేతలు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు ఒక్క సీటు కూడా తెలుగుదేశం పార్టీ బీసీలకు ప్రకటించకపోవడంతో తమలో ఆందోళన అధికమై పూలే దంపతుల విగ్రహాలకు ఆనాడు బీసీలకు పెద్దపీట వేసిన ఎన్టీ రామారావు విగ్రహానికి తమ రాజకీయ ప్రాధాన్యంత డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు . తాను ఇచ్చిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి వందల సంఖ్యలో జిల్లాలోని బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం కావడం ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పి ఎల్ రావు , శ్రీరామ్, నాగేంద్ర, బొమ్మి కిషోర్, పలమల శ్రీహరి రావు, జనార్ధన్, నాగేశ్వరరావు, జిల్లాలోని ప్రతి కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని ఆయన తెలిపారు

## అయోధ్య బాల రాముడు దర్శనం కు 45 మంది భక్తులు వెళ్లారు

### సాగనంపిన భాజపా నాయకులు

ముత్తుకూరు మార్చ్ 6 (మేజర్ న్యూస్) ముత్తుకూరు మండలం నుండి అయోధ్య బాల రాముడు దర్శనముకు 45 మంది భక్తులను పంపించడం జరిగింది. ఆంజనేయ స్వామి గుడిలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి బయలుదేరారు .ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు రవీంద్ర రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోతున్న రోజుల్లో మన దేశం ఇంకా అభివృద్ధి చెందాలంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మూడవసారి కూడా ముచ్చటగా ప్రధానమంత్రిగా గెలు పొందాలని అయోధ్య బాల రాముడు దగ్గర ఆశీర్వాదం తీసుకొని రమ్మని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమం భాజపా మండల అధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో శరత్ ,శివ, భార్గవ్, విజయ్ కృష్ణ పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకై సిపిఎం సంతకాల సేకరణ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో సోమశిలరోడ్డు సెంటర్ నుండి ఆర్టీసీ డిపోవరకు దశాబ్ధకాలంగా నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలంటూ బుధవారం సిపిఎం నాయకులు సంతకాల ద్వారా ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎల్‌ఆర్‌పల్లిలో పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక శిబిరం ఏర్పాటుచేసి ఆమార్గానవెళ్ళేవారందరి వద్ద సంతకాలు సేకరించారు. ఈరోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని, అందుకుసంబంధించి స్థలాలు కోల్పోయేవారికి నష్టపరిహారం చెల్లించాలని, అందుకుగాను తగిన నిధులు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరించనందున ప్రతినిత్యం ట్రాఫిక్ స్థంభిస్తూ ప్రజలు ఇబ్బందిపడుతున్నారని వారు పేర్కొన్నారు. ఇదే విషయమై ఇటీవల వారు ధర్నా నిర్వహించడంతోపాటు మున్సిపల్ కమీషనర్‌కు వినపత్రం కూడా అందజేశారు. సేకరించిన సంతకాల ప్రతులతోకూడిన వినతిపత్రాలను జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఆర్‌అండ్‌బి డియిలకు అందజేస్తామని డేవిడ్‌రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.లక్ష్మిపతి, షేక్ సంధాని తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్టు



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్** గూడూరు పట్టణంలోని ఆర్టీసీ సమీపంలో వినాయకుడి గుడి వద్ద గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు.పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలోని వినాయకుని గుడి వద్ద బుధవారం ఇద్దరి అనుమానితులను పట్టుకుని, వారి నుంచి 8కి లోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ. ఎం. రమేష్ తెలిపారు. ఈ మేరకు విలేకర్లతో మాట్లాడుతూ రోజూవారీ తనిఖీల్లో భాగంగా బస్టాం డ్లో అనుమానం ఉన్న ఇద్దరు వ్యక్తు వి విజయ్ కుమార్, జి. పుగజ్ హెంఫి, వ్యక్తులను

అనుమానించి పరిశీలించగా వారి దగ్గర రెండు బ్యాగుల్లో 8 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. అనకాపల్లి కి చెందిన అరుణ్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి సదరు గంజాయిని చెన్నై నగరానికి చెందిన కుల్ల ప్రసాద్కు అందజేయడానికి వెళ్లే క్రమంలో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వ్యక్తులపై కేసును నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. సెబ్ సీఐ. ఎం రమేష్, ఎస్సై బ్రహ్మనాయుడు, ఎస్సై మోసెస్, హెచ్ సి ఎం కిరణ్ సింగ్ ఈ సి ఎస్ పి రమేష్ వివిన్ ప్రసాద్ ఎం కృష్ణయ్య ఎస్కే గౌస్ బాషా టీజీ ఆనందబాబు జి రాంప్రసాద్ వీరినిఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ పటేల్, సెబ్ అడిషనల్ ఎస్పి ఎ. రాజేంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# సొంత జిల్లా రుణం తీర్చుకునే భాగ్యం కలిగింది - ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి

## జిల్లాలో ఎయిర్ పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు కృషి
## ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది వైఎస్ఆర్సిపి గెలుస్తుంది
## సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే మనల్ని గెలిపిస్తాయి
## నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం
## ఎంపీ అభ్యర్థి వీ.విజయసాయి రెడ్డికి పేరుపేరునా పరిచయం చేసిన రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల







**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం చెముడుగుంటలోని శ్రీడ్స్ ఫంక్షన్ హాల్ లో నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వేణంబాక విజయసాయిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన తర్వాత తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన విజయసాయిరెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అపూర్వ స్వాగతం పలికిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైస్సార్సీపీ కుటుంబ సభ్యులకు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు ఎంపీ వైసీపీ అభ్యర్థి వేణంబాక విజయసాయిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి వి విజయసాయిరెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులను రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేరు పేరున పరిచయం చేయడం జరిగింది. ఆత్మీయ సమావేశానికి హాజరైన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నెల్లూరు లోకసభ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వేణంబాక విజయసాయిరెడ్డి సమావేశానికి హాజరైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాల తర్వాత తన సొంత జిల్లాకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల శాసన సభ్యులను కలుపుకొని తగిన ప్రణాళిక రూపొందించి ముందుకు వెళతామని నెల్లూరు లోకసభ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వేణంబాక విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. జిల్లాలో రెండు సీ పోర్టు ఉన్నాయని, రోడ్డు కనెక్టివిటీ కూడా బాగుందని, అయితే ఎయిర్పోర్టు అవసరం ఉన్న నేపథ్యంలో ఖచ్చితంగా ఎన్నికల తర్వాత జిల్లాకు ఎయిర్ పోర్టును తీసుకురావడం జరుగుతుందని ఎంపీ అభ్యర్థి వీ.విజయసాయి రెడ్డి చెప్పారు. నెల్లూరులో ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు కూడా కచ్చితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వైసిపి ఎంపీ అభ్యర్థి వీ.విజయసాయి రెడ్డి తెలిపారు. కచ్చితంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది సీట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడమే కాకుండా రాష్ట్రంలో 175 సీట్లు గెలవడం తథ్యమని ఎంపీ అభ్యర్థి వీ.విజయసాయి రెడ్డి జోస్యం చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉద్దేశించి రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే మన గెలుపుకు దోహద పడతాయన్నారు. ప్రస్తుతం నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మన మధ్య ఉన్న, మన జిల్లా వాసి వేణంబాక విజయసాయిరెడ్డి రావడం జిల్లా ప్రజల అదృష్టమని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రతి కార్యకర్త, నాయకులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ వైస్సార్సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. 45 రోజులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయించిన వైఎస్ఆర్సిపి అభ్యర్థుల విజయం కోసం కష్టపడి పని చేయండి, ఐదు సంవత్సరాలు పాటు కార్యకర్తల సంక్షేమం కోసం మంచి కార్యక్రమాలు చేపట్టి అందరి అభివృద్ధి కోసం పాటుపడతామని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేశారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి తనను, నెల్లూరు పార్లమెంటు ఎంపీ స్థానం నుంచి విజయ సాయిరెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదా ప్రభాకర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్, నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పోలుబోయిన అనీల్ కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర అబ్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి వైవీ. రామిరెడ్డి, ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, రూరల్ ఎంపిపి బూడిద విజయ కుమార్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా వైస్సార్సీపీ మహిళ అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్ రెడ్డి, నెల్లూరు నియోజకవర్గంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కస్టర్స్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా అనుబంధ విభాగాల నాయకులు, నియోజకవర్గం లోని ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు పార్టీ సీనియర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.

# పోలిరెడ్డి నీకు అవినీతికి అర్థం తెలుసా..



## ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు.

**ముత్తుకూరు, మార్చి 7 (మేజర్ న్యూస్)** అవినీతికి నీకు అర్థం తెలుసా అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలిరెడ్డి చిన్నపరెడ్డిని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ విమర్శలు చేసింది. బుధవారం సాయంత్రం మండలంలోని బ్రహ్మ దేవం టిడిపి కార్యాలయంలో అపార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ ఐటీ విభాగం నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు మాట్లాడారు. తమ నాయకుడు సోమిరెడ్డి నీతి నిజాయితీగా రాజకీయాలు చేస్తున్నారని అలాంటి వారిని పోలిరెడ్డి విమర్శ చేయడం సిగ్గుచేటు అన్నారు. సోమిరెడ్డి స్థాయికి నీవు తగునా అంటూ ఆయన ప్రశ్నించారు. స్థాయిని మర్చిపోయి విమర్శలు చేస్తే మేము కూడా అదే రీతిలో విమర్శలు చేస్తామన్నారు. అక్రమంగా సంపాదించింది ఎవరో తెలియదా అంటూ సాంకేతిక విభాగం నాయకులు అన్నారు. గుడ్ విల్ ఫ్యామిలీ అయినటువంటి సోమిరెడ్డిని విమర్శలు చేస్తే ఆకాశం కూడా నవ్వుతుందని ఐటీ విభాగం నాయకులు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అసత్యపు విమర్శలు మానుకొని బుద్ధిగా ఉండాలని పోలిరెడ్డికి ఆయన సూచించారు. ఈ సమావేశంలో మైనార్టీ అధ్యక్షులు షేక్ అలీ ముత్తు, సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు ,మాజీ ఎంపీపీ దీనయ్య, బిసి నాయకులు దాసరి శివప్రసాద్, నాగేంద్ర, దళిత నాయకులు రవీంద్ర, పార్టీ

## ప్రశాంతంగా జూనియర్ ఇంటర్ పరిక్షలు - 1011మంది హాజరు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో బుధవారం ఇంటర్మీడియట్ ప్రధమసంవత్సర విద్యార్థులకు పబ్లిక్‌పరిక్షలు ఎలాంటి అవాంఛనీయసంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం పరిక్షలు ప్రారంభమైన సంగతి తెల్సిందే. పట్టణంలోని శ్రీ షిరిడిసాయిరామ్ జూనియర్ కాలేజి, ప్రభుత్వ జూనియర్‌కాలేజి, బిఎస్‌ఆర్ జూనియర్‌కాలేజి, ప్రియదర్శిని జూనియర్ కాలేజిల్లో పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం మొత్తం 1088మంది విద్యార్థులకుగాను 1011మంది హాజరుకాగా 77మంది గైర్హాజరయ్యారు. శ్రీషిరిడిసాయిరామ్ కాలేజిలో 278మందికిగాను 266మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా కె.పెంచలయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఐ.శిరీష వ్యవహరించారు. ప్రియదర్శిని కాలేజిలో 226మందికిగాను 206మంది హాజరయ్యారు.అక్కడ చీఫ్‌గా ఐ.లవకుమార్‌రెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా జాన్‌లు వ్యవహరించారు. ప్రభుత్వ జూనియర్‌కాలేజిలో 308మందికిగాను 277మంది హాజరుకాగా ఇక్కడ చీఫ్‌గా పి.లక్ష్మిరెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా రాజారామ్‌రెడ్డి వ్యవహరించారు. బిఎస్‌ఆర్ కాలేజిలో 276మందికిగాను 262మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా ఎం.నిరంజన్‌కుమార్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఎం.వి.చంద్రశేఖర్‌లు వ్యవహరించారు. పరిక్షల కస్టోడియన్‌గా ఎం.సుకుమార్ వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్‌ఐ ముత్యాలరావు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## నిత్యాన్నదానం బృహత్తర సేవా కార్యక్రమం

### -దాత కంచికి అభినందనమందారాలు

### -టిడిపినేత "తుమ్మల"



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం అత్యంత ప్రయోజనకర సేవాకార్యక్రమమని, దాత అభినందనీయుడని స్థానిక టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఏడాదిక్రితం ఈ హాస్పిటల్‌లో ఇన్‌పేషెంట్లవద్ద ఉన్న సహాయకులు, ఔట్‌పేషెంట్లుగా వచ్చేవారికోసం కంచి పరమేశ్వరరెడ్డి తన స్వంత నిధులతో సేవాకార్యకమంగా ప్రతినిత్యం వందలాదిమందికి రుచికరమైన భోజనం సమకూరుస్తున్న విషయం తెల్సిందే. కాగా బుధవారం టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, అప్పారావుపాళెంకు చెందిన గంగినేని ప్రసాద్‌నాయుడు తదితరులు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని పరిశీలించి స్వచ్ఛందంగా వారు కూడా భోజనం వడ్డించి సేవలందించారు. ఈసందర్భంగా తుమ్మల మాట్లాడుతూ పట్టణానికి దూరంగా ఉన్న ఈ హాస్పిటల్‌కు వచ్చే రోగులు, వారితోపాటు వచ్చే సహాయకులు మధ్యాహ్నం పట్టణానికి వేళకానివేళలో భోజనం తెచ్చుకోవడం తీవ్ర అసౌకర్యంగా ఉంటుండేదని, పరమేశ్వరరెడ్డి నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించడంతో అందరి అసౌకర్యం తొలిగి అత్యంత సౌకర్యవంతంగా ఉందన్నారు. అదీగాక అన్నిరకాల కూరలతో నాణ్యమైన భోజనం సమకూరుస్తుండడం సంతోషదాయకంగా ఉందని చంద్రారెడ్డి పేర్కొంటూ పరమేశ్వరరెడ్డిని అభినందించారు.

## సావిత్రి భాయి పూలే జయంతికి మహాసభకు

### తరలిరండి:కావలి బాలయ్య

**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం, ఏరూరు గ్రామంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ లో కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య ఆధ్వర్యంలో గుంటూరులో జరిగే సావిత్రిభాయి పూలే 127వ జయంతి మహా సభకు పిలుపునిచ్చారు.అణగారిన, పీడిత కులాల మహిళలకు విద్యను అందించడమేకాక,మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా పనిచేసిన ఘనత ఆమెది అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో కోశాధికారి నక్క పొలయ్య,శేఖర్,ప్రజలు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డికి ఆత్మకూరు నేతల ఘనస్వాగతం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు పార్లమెంటుకు వైసిపి అభ్యర్థిగా పోటీచేయనున్న రాజ్యసభసభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డికి ఆత్మకూరు ఎమ్మెల్యే, వైసిపి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అభ్యర్థిగా నిర్ణయించాక ప్రప్రధమంగా నెల్లూరుకు విచ్చేస్తున్న విజయసాయిరెడ్డికి స్వాగతం పలికేందుకు దగదర్తిమండలం ఉలవపాళ్ళవద్దకు ఆత్మకూరు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్ళారు. ఆత్మకూరు పట్టణంనుండి మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు,కార్యకర్తలు తరలివెళ్ళారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కూడా తరలివెళ్ళారు. ఉలవపాళ్ళ వద్ద ఎమ్మెల్యే



విక్రమ్‌రెడ్డి, నాయకులు డాక్టర్ ఆదిశేషయ్య, ఆనందరెడ్డి తదితరులంతా విజయసాయిరెడ్డిని శాలువాలు,పుష్పగుచ్చాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు.

# యువకుడిపై మహిళ హత్యాయత్నం







### -పెట్రోల్‌పోసి నిప్పంటించిన వైనం

### -విద్యార్థినికి కూడా గాయాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అక్రమసంబంధం తెచ్చిన తంటా ఓ మహిళ తన మాజీ ప్రియుడిని హతమార్చేయత్నం చేసిన సంఘటన బుధవారం ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలో జరిగింది. సిఐ వేణు వివరాల మేరకు అప్పారావుపాళెంకు చెందిన వజ్రమ్మ అనే మహిళ భర్తకు దూరంగా ఉంటూ గత తొమ్మిదేళ్ళుగా అక్రమసంబంధం కలిగిన మర్రిపాడు మండలం బూదవాడకు చెందిన మస్తాన్ రెడ్డి అనే యువకుడిపై పెట్రోల్‌పోసి నిప్పంటించింది. తీవ్ర గాయాలైన ఆ యువకుడు కాపాడాలంటూ అక్కడే ఉన్న వజ్రమ్మ కుమార్తె నాగమణి అనే విద్యార్థినిని పట్టుకోవడంతో ఆమె కూడా గాయపడింది. ఇరువురిని 108 అంబులెన్స్‌లో ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు. సిఐ జి.వేణు అక్కడకు చేరుకొని విచారణ జరిపారు. వజ్రమ్మకు మస్తాన్ రెడ్డి తో అక్రమసంబంధం ఉండేదని, కొతకాలంగా ఆమె గ్రామంలోనే మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పరుచుకోవడం మస్తాన్ రెడ్డి తరచూ గొడవపడుతుండేవాడని, ఆరేడునెలల క్రితం వజ్రమ్మ ఇంటిపై పెట్రోల్‌పోసి నిప్పంటించారని చెబుతున్నారు. కాగా వజ్రమ్మ మస్తాన్ రెడ్డిను శివరాత్రి పర్వదినానికి రావాలని ఫోన్ చేయడంతో మంగళవారం మస్తాన్ రెడ్డి అప్పరావుపాళెంకు వచ్చాడని, బుధవారం ఉదయం స్నానం చేసి వస్తే టిఫిన్ ఏర్పాటుచేస్తానని ఆమె చెప్పడంతో ఆ యువకుడు బాత్‌రూమ్‌లోకి వెళ్ళగానే వెలుపల గడియపెట్టిన వజ్రమ్మ తోపలున్న ఆ యువకుడిపై పెట్రోల్‌పోసి సిప్పంటించింది. దాంతో ఆ వ్యక్తి కేకలుపెడుతూ తలుపుపగులగొట్టుకొని వెలుపలకు వచ్చి కాపాడాలంటూ అక్కడే ఉన్న వజ్రమ్మ కుమార్తె నాగమణిని పట్టుకోగా ఆమెకు కూడా గాయాలయ్యాయి. గాయపడిన మస్తాన్ రెడ్డి , నాగమణిలు హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా వారిని తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గంగినేని ప్రసాద్‌నాయుడులు పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# పొగాకు కనీసధర కె.జికి 300 రూపాయలు ఇవ్వాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రైతులు పండించిన వర్జీనియా పొగాకుకు కనీసగిట్టుబాటు ధర కెజికి 300రూపాయలుండేలా అధికారులు కృషిచేయాలని రైతుసంఘ నాయకులు పేర్కొన్నారు. డి.సి.పల్లి పొగాకు వేలంకేంద్రంలో పొగాకు కొనుగోళ్ళు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, కౌలురైతుసంఘం నాయకులు మూలి వెంగయ్య, జి.లక్ష్మిపతి, లక్కు కృష్ణప్రసాద్ తదితరులు వేలంకేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ వేలంలో కెజికి 230రూపాయలు లభించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈదపా తీవ్ర వర్షాభావంతో రైతులు పొలాలకు దూరప్రాంతాలనుండి వ్యయప్రయాసలతో నీటిని పెట్టుకోవాల్సి వచ్చిందని, అదీగాక ఎరువులు, పురుగుమందలు, సేద్యపు వ్యయం, కూలీలు అధికమయ్యాయని, పొగాకు రైతులకు పెట్టుబడి రెట్టింపుగా అయిందని వారు పేర్కొన్నారు. ఈనేపద్యంలో ఒక కెజి పొగాకుకు కనీసం 300రూపాయలు ధర లభిస్తేకానీ రైతులకు గిట్టుబాటు కాదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేలంలో పోటీ పెంచాలని, కనీసమద్దతుధర 300రూపాయలుగా నిర్ణయించాలని, ఆప్రకారం లభించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కిలివేటి సంజీవయ్య మాతృమూర్తికి నివాళులర్పించిన నేతలు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మకు పలువురు నేతలు నివాళు లర్పించారు.తడ మండలం కాదలూరు గ్రామంలోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో జరిగిన మస్తానమ్మ ఉత్తరక్రియలు కార్యక్రమంలో పాల్గొన్న నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం పెంచలయ్య, తిరుపతి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ షేక్ షబ్బీర్, వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్ తదితరులు కిలివేటి మస్తానమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరారు.

## ఆరూరు ఉన్నత పాఠశాలలో భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ.

### భార్గవి మెడికల్స్ సౌజన్యంతో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ.





**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం ఆరూరు ఉన్నత పాఠశాలలో బుధవారం భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ, వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించి,మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు.ఫిబ్రవరి 28న సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, ఎలక్ట్రీషియన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కొత్తగుంటకు చెందిన భార్గవి మెడికల్ సౌజన్యంతో బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు తీపలపూడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జె చలపతి,బి అశోక్, ఎస్ కె భాషా,ఆర్ అశోక్,బి రమణయ్య,ఐ సురేష్,బి పుష్పలత,పి రాజేంద్ర లతో పాటు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన భాజాపా నాయకులు.





### నేషనల్ హైవే అనుకుని నాయుడుపేట పరిసర ప్రాంతాలలో సబ్ వే ల నిర్మాణం చేపట్టాలని వినతి.

### బొల్లకాయల విజయ భాస్కర్,

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును భాజపా నాయుడుపేట నాయకులు బొల్లకాయల విజయ భాస్కర్, ఆయన కుమారుడు ధనుష్,ఎం విజయ్ లు బుధవారం కలిశారు. ఆప్యాయంగా పలకరించినవెంకయ్య నాయుడు నాయుడుపేటలోని పాత మిత్రులు,సీనియర్ నాయకుల యోగక్షేమాలు అడిగిన తెలుసుకున్నారు.నాయుడుపేట నుండి రేణిగుంట వరకు నిర్మిస్తున్న ఆరులైన్ల నేషనల్ హైవేకు అనుసంధానంగా నాయుడుపేట సమీప ప్రాంతాలలో సబ్ వే ల నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు తప్పవని, ఆయా ప్రాంతాల్లో సబ్ వే ల నిర్మాణాలు చేపట్టాలని వినతి పత్రాన్ని సమర్పించారు. సానుకూలంగా స్పందించిన వెంకయ్య నాయుడు కేంద్ర మంత్రులతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లకాయల విజయ భాస్కర్, దువ్వూరు మధుసూదన్ రెడ్డి,హంస పృథ్వి,యనమల అశోక్ లు పాల్గొన్నారు.

# కిలివేటి మస్తానమ్మకు నాయుడుపేట చైర్ పర్సన్ కటకం దీపిక నివాళులు.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మకు నాయుడుపేట చైర్ పర్సన్ కటకం దీపిక పలువురు నేతలతో కలిసి నివాళు లర్పించారు.తడ మండలం కాదలూరు గ్రామంలోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో జరిగిన మస్తానమ్మ ఉత్తరక్రియలు కార్యక్రమంలో పాల్గొన్న కటకం దీపిక తదితరులు కిలివేటి మస్తానమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆమె వెంట కటకం జయరామయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు సాధు శాంతి, షేక్ జరీనా, సరిత, కన్మణి ఉన్నారు.



## కిలివేటి మస్తానమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజీవయ్య యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవ యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో పలువురు నేతలతో కలిసి నివాళులర్పించారు. తడ మండలం కాదలూరు గ్రామంలోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో బుధవారం జరిగిన మస్తానమ్మ ఉత్తరక్రియలు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కిలివేటి మస్తానమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి



భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సభ్యులు హరి రెడ్డి, విన్నమాల సర్పంచ్ వాకాటి సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థి దశ నుండే ఉన్నత విలువలు కలిగి ఉండాలి.

### జనతా గ్యారేజ్ అధినేత వెంకటేష్ సౌజన్యంతో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ.

**చిట్టమూరు మేజర్ న్యూస్**విద్యార్థి దశ నుండే ఉన్నత విలువలు పెంపొందించుకుని, సేవాభావం అలవర్చుకోవాలని కొత్తగుంటకు చెందిన జనతా గ్యారేజ్ అధినేత పల్లం వెంకటేశ్వర్లు తెలిపారు.ఆరూరు ఉన్నత పాఠశాలలో సరస్వతీ పూజ,వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని 10వ తరగతికి చెందిన 50 మంది విద్యార్థులకు సొంత నిధులతో ప్యాడ్లు,పెన్నులు,జామెంట్రీ బాక్సులు అందజేశారు.మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా 2వేల రూపాయల నగదును పాఠశాల ఇంచార్జ్



ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లకు అందజేశారు.విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తమవంతు సహాయ,సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కిలివేటి మస్తానమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్.

**నాయుడుపేట (మేజర్ న్యూస్)** సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి,కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మకు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పలువురు నేతలతో కలిసి నివాళు లర్పించారు.బుధవారం తడ మండలం కాదలూరు గ్రామంలోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో నిర్వహించిన మస్తానమ్మ ఉత్తరక్రియల్లో పాల్గొని, మస్తానమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట వేణు యాదవ్. సంజీవన్న యువసేన అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్. పావని హోటల్ యాజమాని గురుమూర్తి. బారతాల సాయిరాం కిషోర్. కుమార్. స్టాలిన్. తో పాటు పలువురు పాల్గొన్నారు





### సోమిరెడ్డి ఆనం శ్రీధర్ రెడ్డిలను కలిసిన కాకర్ల



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ నెల్లూరులో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆనం రామనారాయణ రెడ్డి కోటంరెడ్డిశ్రీధర్ రెడ్డిలనుకలిశారు నియోజకవర్గపరిస్థితులను వారికి తెలిపారు.ఈ సందర్భంగా రాబోయే ఎన్నికలలో తమ సహాయ సహకారాలను అందించాలని కోరినట్లు కాకర్ల తెలిపారు.

### ఠాగూర్ లో భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజను నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ పీహెచ్ వెంకటరమణారెడ్డి డైరెక్టర్ దొరసామిరెడ్డిల ఆధ్వర్యంలో 10వ తరగతివిద్యార్థినివిద్యార్థులు పబ్లిక్ పరీక్షలు సందర్భంగా పాఠశాలలో సరస్వతీ పూజ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సరస్వతి దేవిని పూజించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది అలాగే పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని సరస్వతి దేవిని పూజించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగినది పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి పరీక్షలు బాగా రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అత్యధిక మార్కులు సాధించాలని ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి డైరెక్టర్ కేదొరస్వామిరెడ్డిపాఠశాలఉపాధ్యాయులుపాల్గొన్నారు అనంతరం తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీని ఏర్పాటు చేశారు

### పొగాకు రైతులు ఆశలకు కన్నీళ్లు

**మర్రిపాడు మేజర్ న్యూస్ :** ఆరుగాలం అష్ట కష్టాలు పడి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర లభించక రైతులు విలవిలలాడిపోయారు. వాతావరణం అనుకూలించక పరిస్థితి వల్ల ఆరుగాలం రెట్టింపు పెట్టుబడులు పెట్టి సాగునీరు అందించి గిట్టుబాటు ధర లేకపోవడం దారుణమని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనీసం కిలో కు 250 రూపాయల కూడా పలకపోగా 230 రూపాయల మాత్రమే పలకడం దారుణమని రైతు సంఘం నాయకులు కూడా ఆరోపిస్తున్నారు. జిల్లాలోని మర్రిపాడు మండలంలో డీసీ పల్లి పొగాకు వేలం కేంద్రంలో వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ ఈ తంతు జరిగింది. కనీసం బోర్డు అధికారులు కూడా రైతులకు సహకరించలేదని వాపోతున్నారు. రాబోయే రోజుల్లోనైనా వేలం ప్రక్రియలో ధరను పెంచే విధంగా బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బీసీ కులాల సమస్యల పరిష్కారానికే ఐక్యవేదిక



ఐక్యవేదిక అధ్యక్షుడు మర్లపల్లి గోపి

**కోట, మేజర్ న్యూస్** వెనుకబడిన బీసీ కులాలను ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారానికే బీసీ కులాల ఐక్యవేదిక ఏర్పడిందని ఐక్యవేదిక అధ్యక్షుడు మర్లపల్లి గోపి అన్నారు. బుధవారం కోట పట్టణంలోని రవి నగర్ లో బీసీ కులాల ఐక్యవేదిక కార్యాలయాన్ని అధ్యక్షుడు గోపి, బీసీ కులానికి చెంది అంగవైకల్యం కలిగిన ఉప్పల కోటేశ్వరరావు చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి 53 బిసి కులాలకు చెందిన వారు కార్యక్రమంలో పాల్గొని ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో 50% పైగా బీసీ జనాభా ఉన్నదని వారిలో ఐక్యమత్యం లేకపోవడం వల్ల మన బీసీ కులాలు సామాజికంగా, రాజకీయంగా ,ఆర్థికంగా చాలా నష్టపోతున్నాయన్నారు. బీసీలు యాసించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలంటే మనందరం ఐకమత్యంగా ముందుకు సాగాలన్నారు. బీసీల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారానికి పనిచేస్తుందన్నారు. మండలంలోని పేద బీసీ కులాలకు చెందిన కుటుంబాలకు ఆర్థిక చేయూత నివ్వాలనే ఉద్దేశంతో వారికి 2,90 000వేల రూపాయలు నగదును పంపిణీ చేశామన్నారు. మండలంలోని బీసీలకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను వెంటనే ఐక్యవేదిక పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బీసీ కులాలకు చెందిన ఇరగరాజు రవి, జగదీష్ , యాకసిరిరవి,మేధావులు ,యువకులు ,ఆలోచనపరులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణధానంతో సమానం





**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యత గా భావించాలని,ఆపదలో ఉన్న వారికి ఇది ప్రాణదానంతో సమానమని ఆత్మకూరు లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషా రత్నం అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని బుధ వారం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో అపోలో డయాలసిస్ ఇంచార్జి రవి రాజు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా యువత రక్త దానం చేయడంలో చొరవ చూపి ముందుండాలన్నారు. ఆరోగ్యవంతమైన వ్యక్తులు మూడు నెలలకోమారు రక్తదానం చేయవచ్చునని సూచించారు. ఈ శిబిరం లో మొత్తం 30 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ ఉషా సుందరి,అపోలో డయాలసిస్ సిబ్బంది రవిరాజా, రాహుల్, వాసు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం తధ్యం.

గూడూరు రూరల్ .మేజర్ న్యూస్ .భారతదేశానికి నరేంద్రమోడీ మూడోసారి ప్రధాని మంత్రి కావడం తధ్యమని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిపేర్కొన్నారు.బుధవారం విజయవాడ బిజెపి కార్యాలయం లో గూడూరు నియోజకవర్గ పార్టీ నాయుకులతో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి,రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జీ లు సమీక్షా నిర్వహించారు.సమావేశానికి ముందుగా రాష్ట్రఅధ్యక్షురాలు పురంధేశ్వరి,మధుకర్ జీ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంనిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షరాలు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన నెల్లూరు లో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిర్వహించనున్న పర్యటనను విజయవంతం చేసేందుకు శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ అధ్యక్షులు, భూత కమిటీ సభ్యులు, నాయుకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ దిశా నిర్దేశం యొక్క విధానాలను,కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాష్ట్రంలో అత్యధిక ఎమ్మేల్యలు, ఎంపిలు గెలిచేలా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ,తిరుపతి పార్లమెంటు జిల్లా కోరు కమిటీ సభ్యులు, సీనియర్ బిజెపి నాయకులు దువ్వూరు గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు పనబాక కోటేశ్వరావు,, గూడూరు అర్బన్ మండలాధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు,, సీనియర్ బిజెపి నాయకులు పాదర్తి కోటారెడ్డి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నము రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరలు న్నారు.

# వింజమూరులో పలు పాఠశాలల్లో ఘనంగా సరస్వతి పూజలు

వింజమూరు మేజర్ న్యూస్వింజమూరులోని ఉన్నత పాఠశాల రవి ఉన్నత పాఠశాల శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో బుధవారం పంచమి తిధిని పురస్కరించుకుని చదువుల తల్లి సరస్వతి మాతకు ఘనంగా పూజలు నిర్వహించారు బాలుగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య రవి ఉన్నత పాఠశాల యాజమాన్యం మహేష్ జి శ్రీను సరస్వతి పాఠశాల యాజమాన్యం పి అంకిరెడ్డి ఆధ్వర్యంలో సరస్వతి దేవి చిత్రపటానికి సుగంధ పరిమళ పుష్ప భరితంగా అలంకరించి ఆమె చల్లని చూపుకై నిరీక్షించారు విద్యార్థులు ఉదయాన్నే తలస్నానమాచరించి శుభ్రమైన వస్త్రములు ధరించి పాఠశాలకు హాజరయ్యారు ఆయా పాఠశాలల్లో అర్చకుల ఆధ్వర్యంలో సరస్వతీదేవి పూజ కార్యక్రమాలను జరిపించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యం మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు త్వరలో ఉన్నందున వారు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సరస్వతి దేవి అనుగ్రహం పొందాలని ఆమె చల్లని దీవెనలు అందేలా చూసే విధంగా ఈ పూజా కార్యక్రమాలు జరిపిస్తున్నట్లు వారు తెలిపారు అనంతరం విద్యార్థులు కార్యకర్తలు చెల్లించి అమ్మవారికి తన సంకల్పాన్ని తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు

# మార్చి 9 ఛలో అవరావతి వికలాంగుల మహాగర్జన కరపత్రాలు అవిష్కరణ.



**బోగోలు మేజర్ న్యూస్:–** ఎమ్మార్పీఎస్ నియోజికవర్గ అధ్యక్షుడు ఐమూరి మహేష్ మాదిగవికలాంగుల ఆపద్బాంధవుడు. మహా జననేత మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 9 ఛలో అమరావతి వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వి హెచ్ పి ఎస్) మరియు అన్ని దివ్యాంగ సంఘాల మహా గర్జనను జయప్రదం చేయండి అని మాదిగ వికలాంగుల సోదరులతో కలిసి బుధవారం బోగోలు సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ కావలి నియోజక వర్గం అధ్యక్షుడు ఐమూరి మహేష్ మాదిగ అధర్యంలో
చలో అమరావతి "వికలాంగుల మహా గర్జన" కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెస్ పి సినియర్ నాయకులు ఏసు పొగు జయరాజు మాదిగ మాట్లాడుతూ వికలాంగుల పింఛన్ 6000/– పెంచాలని మరియు తొలగించిన 95000 మందికి పింఛన్లను అందించాలని. మొత్తం 21 డిమాండ్లతో మార్చి 9న , హలో వికలాంగ్ – ఛలో అమరావతి మహాగర్జనకులి ప్రతి గ్రామం నుంచి దివ్యాంగులందరూ లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో విక్రాంగులు లాలు, కందల దిలీప్, కందల స్వర్ణ, కందల నాగరత్నమ్మ, మహేంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ



## మీజూరు చంద్రప్రకాష్ సేవలు అభినందనీయం

## కోట ఎస్సై నాగబాబు

**కోట,మేజర్ న్యూస్** కోట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మీజూరు చంద్రప్రకాష్ బుధవారం విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట ఎస్సై నాగబాబు చేతుల మీదుగా 100 మంది పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగబాబు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడిని తట్టుకోవాలన్నారు. విద్యార్థులు పాఠశాలలు ప్రారంభం నుండి ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకోవాలన్నారు. పోటీ ప్రపంచంలో మీకు మీరే పోటీ అని ఇతరులు ఎవరూ మీకు పోటీ కాదని నిరంతరం విద్యనభ్యసించాలన్నారు. అంబేద్కర్ యూత్ దాతృత్వంతో ఏర్పాటుచేసిన ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులను ఎస్ఐ నాగబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో మీజూర్ చంద్రప్రకాష్, వీలు గోపి, కర్లపూడి ఆదర్శ్,పాఠశాలప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమకర్తను ఆదరించండి

## ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి



**అనుముసముద్రంపేట మేజర్ న్యూస్** రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి అమలు చేసిన సంక్షేమకర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, ఆయన సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ మళ్లీ ఆదరించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం ఏఎస్ పేట మండలం పొనుగోడు, దూబగుంట గ్రామాలలో విజయీభవయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖిమాట్లాడారువిజయీభవయాత్రలో భాగంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించడంతో పాటు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని ప్రజలను కోరారు. ప్రతిగ్రామాన్నిసంక్షేమాభివృద్ధి దిశగా నడిపేందుకు కోట్లాది రూపాయలు అందచేశారని, పొనుగోడు పంచాయతీకి డిబిటి, నాన్ డిబిటి రూపంలో 1743 మంది లబ్దిదారులకు రూ.6.43 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనుల కోసం రూ.12 లక్షలు అందచేయడం జరిగిందని వివరించారు. రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణల ఫలితంగా 105 మంది రైతుల సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. అదే విధంగా దూబగుంట గ్రామంలో డిబిటి, నాన్ డిబిటి పథకాల కింద 1575 మంది లబ్దిదారులకు రూ.7.31 కోట్లు అందచేశారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.13.5 లక్షలు అందచేయడం జరిగిందని, 90 మంది రైతుల సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సంక్షేమాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు శ్రమించారని వివరించారు. ముఖ్యంగా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు నేరుగా చేరవేశారని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, 40రోజుల్లో మళ్లీ ఎన్నికలు రానున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీని మళ్లీ ఇంటికే పరిమితం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని కోరారు.విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తుందని తెలిపారుఈ గ్రామాల్లో 54 మంది చిన్నారులకు ట్యాబులు సైతం అందచేశారన్నారు. ఐబీతో ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్తుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనల నుంచి ఇలాంటి కార్యక్రమాలు వస్తున్నాయని తెలిపారు. 2014లో డ్వాక్రా రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి మోసం చేసిన ఘనుడు ప్రతిపక్ష పార్టీ నేత అని గుర్తు చేశారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజల వద్దకు వస్తున్నారని, అలంటి వారికి ప్రజలంతా బుద్ధి చెప్పాలని, జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ మళ్లీ ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకుందామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ పద్మజా రెడ్డి జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మాజీ రాజవోలు సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి కోటిరెడ్డి మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాషా సూరా శ్రీనివాసులరెడ్డి బ్రహ్మ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా షిరిడి సాయిబాబా 19వ వార్షికోత్సవ వేడుకలు

## గ్రామోత్సవం లో అలరించిన భక్తుల కోలాటం

పొదలకూరు : పట్టణంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో 19వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటి వారు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఉదయం కాకడ హారతి ,ప్రణవపతాకవిష్కరణ, పంచామృత అభిషేకము, ధుని పూజలు, తీర్థ ప్రసాదాల వినియోగం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం విష్ణు సహస్రనామ పూజలు, సాయం సంధ్య హారతి నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయకర్తలగా పులిపాటి వెంకటరత్నం నాయుడు– సుమతి దంపతులు వ్యవహరించారు. రాత్రి గ్రామోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి మహిళా బృందం నిర్వహించిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది

## చదువుల తల్లి సరస్వతి దేవి చల్లగా చూడమ్మా



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం కాటేపల్లి ఉన్నత పాఠశాల నందు బుధవారం చదువుల తల్లి చల్లగా చూడమ్మా అంటూ ఆ సరస్వతీ దేవికి ఘనంగా పూజలు నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ లక్ష్మిరెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలసి సరస్వతీ దేవి చిత్రపటానికి పూలతో అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు బాల బాలికలు ఉదయాన్నే శుభ్రంగా తలస్నానాలు చేసి చక్కగా ముస్తాబై పాఠశాలకు చేరుకున్నారు అర్చకులు రామసుబ్బయ్య సరస్వతి దేవి యొక్క స్తోత్రములను శ్లోకములను చక్కగా పఠించిఆమె అనుగ్రహం కలిగే విధంగా స్మరించారు విద్యార్థినీ విద్యార్థులు కాయా కర్పూరం చెల్లించి తమ యొక్క పరీక్ష ప్రవేశ పత్రాలను అమ్మవారి పాదాల చెంత నుంచి అమ్మవారికి నమస్కారం చెల్లించి తల్లి నీ కరుణా కటాక్షములు మాపై మెండుగా ఉండాలని మనసారా ఆశీర్వదించమని కోరుకున్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ విజయలక్ష్మి సోదరుడు రామయ్య కలసి సరస్వతి దేవి యొక్క ఆలయానికి గ్రిల్స్ ను బహుకరించారు అదేవిధంగా ఆ గ్రామ నివాసి హరికృష్ణ విద్యార్థుల పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వారు చక్కగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని కోరుకొని పరీక్ష అట్టలు పెన్సిల్లు పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గంగరాజు శ్రీరాములు ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంద గ్రామ పెద్దలు విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు

## పెండ్లి వేడుకలలో మాజీ మంత్రి రాజ్యలక్ష్మి



**డక్కిలి మేజర్ న్యూస్ :** డక్కిలి మండలం శ్రీపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు మద్దల జగన్మోహన్ రెడ్డి, సుమతి ద్వితీయ కుమారుని వివాహం సందర్భంగా మాజీ మంత్రి నేదురమల్లి రాజలక్ష్మి విచ్చేసి వరుడు కొండారెడ్డికి శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో తన అభిమానులు అనుచరులతో ఆప్యాయతను ఆమె పంచుకున్నారు. అనంతరం వెంగమనాయుడుపల్లి గ్రామానికి చెందిన మాజీ శ్రీపురం సర్పంచ్ సన్నిబోయిన. రమణయ్య కాలం చెల్లినందువలన ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్నిచ్చారు. సందర్భంగా డక్కిలి మరియు వెంకటగిరి మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రమణయ్య కు నివాళులు

## అర్పించిన కావ్య క్రిష్ణారెడ్డి .

**బోగోలు మేజర్ న్యూస్:–** బోగోలు మండలం పాత బంగారుపాలెం కు చెందిన కొండూరు రమణయ్య ఉత్తరక్రియల కార్యక్రమంలో కావలి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొని నివాళులు అర్పించారు. రమణయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ముందుగా స్థానిక రామాలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు.. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి మెంబర్ సోమయ్యగారి రమణ, వాయిల శ్రీను, గూడూరు వెంకటేశ్వర్లు, రామారావు, గూడూరు రాజా, బుజ్జయ్య, శ్రీను, గ్రామ కాపులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వి.పి.ఆర్ తో భేటీ అయిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్ర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసానికి వచ్చిన ఆయన.. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం వి.పి.ఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సర్పంచులు ఎదుర్కొంటున్న అవస్థలను వి.పి.ఆర్ కి వివరించారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై వారు కొద్దిసేపు చర్చించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునిరెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు ధనుంజయ్ యాదవ్, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రరెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఎంపీ ,ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం మలిశెట్టి దంపతులు ఇంటింటా ప్రచారం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం 34 వార్డు క్లస్టర్ త్రీ ఇంచార్జ్ మనిశెట్టి వెంకటేశ్వర్లు మరియు మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గెలుపు కోసం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గృహానికి వెళ్లి తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికెళ్లి వివరించడం జరిగింది. అలాగే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాల గురించి వివరించడం జరిగింది. రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ప్రశాంతంగా ఉండాలన్న నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అలాగే నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కావలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, కావలి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని మలిశెట్టి దంపతులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నందుకు మలిశెట్టి విజయలక్ష్మి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అసెంబ్లీనే తాకట్టు పెట్టిన జగన్మోహన్ రెడ్డి.





**రాబోవు ఎన్నికలలో ప్రజలు తగిన**

**గుణపాఠం చెబుతారని హెచ్చరిక.**

**మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.**

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ, అభివృద్ధిని అటక ఎక్కించి ప్రభుత్వ స్థలాలను తాకట్టు పెడుతున్న జగన్మోహన్ రెడ్డి అరాచకాలు పరాకాష్టకు చేరాయని, నేడు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అయిన సచివాలయం భవనాలనే తాకట్టు పెట్టారని తీవ్రంగా విమర్శించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా డా.నెలవల విజయశ్రీ నియ మించ బడిన సందర్భంగా నాయుడుపేట లో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మాజీ ఏ.యం.సి.చైర్మన్ శిరసనంబబేటి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యక్ష ఎన్నికలలో ఓటమి ఎరుగని నెలవల కుటుంబం నుంచి వచ్చిన విజయ శ్రీ అత్యధిక మెజార్టీ తో గెలవడం తథ్యమని పేర్కొన్నారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన 786 రఫీ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తూ మన అభ్యర్థి విజయశ్రీ ను గెలిపించాలని కోరారు. ఈ పరిచయ కార్యక్రమం లో మాజీ యంపి, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల.సుబ్రహ్మణ్యం, టిడిపి అభ్యర్థి, విజయశ్రీ, శిరసనంబెటి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సంధ్యా రాణి, కట్టా వెంకట రమణ రెడ్డి,786 రఫీ, పసల గంగా ప్రసాద్ మొదలగు నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పంగిలిలో జగనన్న ఆరోగ్య సురక్ష



**రాపూరు మేజర్ న్యూస్:** రాపూరు మండలం పంగిలి గ్రామ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కూకటి లక్ష్మీ దేవమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు.రాపూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జీవీ సుదర్శన్, కంటి వైద్యులు డాక్టర్ నర్మద. ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ నజ్మా పాల్గొని 410 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## శివరాత్రి కి మొగిలిచర్లకు ప్రత్యేక బస్సులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోశివరాత్రి జాగరణకు మొగిలిచర్ల దత్తాత్రేయక్షేత్రంకు వెళ్ళు భక్తుల సౌకర్యార్థం కావలి నుండి మొగిలిచర్ల కు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటుచేస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నుండి శనివారం మద్యాహ్నం వరకు బస్సులు నడుపుతామని ఆయన తెలిపారు . కావలి నుండి లింగసముద్రం మీదుగా 10 బస్సులు , కొమ్మి మీదుగా 8 బస్సులు , సాయిపేట మీదుగా 7 బస్సులు మొత్తం 25 బస్సులను నడుపుతామని వివరించారు. అంతేకాక పెద్దపవని బస్టాండ్ , కలిగిరి , కొండాపురం , లింగసముద్రం , తాతాహోటల్ , మొగిలిచర్లలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, భక్తులు , ప్రయాణికుల సౌకర్యార్థం వాలంటీర్లను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. కావున మొగిలిచర్ల దత్తాత్రేయ క్షేత్రాన్ని సందర్శించే భక్తులు , అక్రమ వాహనాలలో కాకుండా ,ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సురక్షితంగా, సౌకర్యవంతంగా గమ్యం చేరాలని కోరారు .

## కౌసల్యమ్మ మృతికి సంతాపం తెలిపిన

## కావలిపట్టణ ప్రముఖులు.



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలో చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకుఎదిగి ఎదిగినకొద్ది ఒదిగి ఒక పారిశ్రామికవేత్తగా తయారై ఎంతోమంది పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపిన, కావలి పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈతముక్కల బాలమురళీగా రెడ్డి తల్లి కౌసల్యమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి పట్టణ ప్రముఖులు వారి గృహానికి వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాలమురళి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పరీక్షకు 979 మంది విద్యార్థులు గైర్హాజరు.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**నెల్లూరు జిల్లాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ (మాథ్స్-1 బోటనీ -1, సివిక్స్-1 ) మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినవి. ఈ పరీక్షలకు జనరల్ విద్యార్థులు 26,913మందికి గాను 26,104 మంది విద్యార్థులు హాజరైనారు. 809 మంది విద్యార్థులు హాజరు కాలేదు.అలాగే ఒకేషనల్ విద్యార్థులు 1,322మందికి గాను 1,152 మంది విద్యార్థులు హాజరైనారు 170 మంది విద్యార్థులు హాజరు కాలేదు.మొత్తం (జనరల్ ఒకేషనల్)కలిపి 28,235 మంది విద్యార్థులకు గాను 27,256 మంది విద్యార్థులు హాజరైనారు. 979 మంది విద్యార్థులు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాలను ఆర్ ఐ ఓ డాక్టర్ ఏ శ్రీనివాసులు, డి వి ఈ ఓ, డిఇసి సభ్యులు, స్క్వాడ్ బృందం పర్యవేక్షించింది.